| | | | | | |
|---|---|---|---|---|---|
| రాగం | : | తాళం | : | గానం | : |
| రచన | : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం | | | సంగీతం | : కె. రామాచారి |

# 112. మనిషీ

ప ॥ మనిషీ.... ఓ మనిషీ నువ్వుకావాలి మహామనిషి
నీవు చూపాలి క్రొత్త వెలుగు జగతికి
దారి చూపాలి సరిక్రొత్త ప్రగతికి ॥ మనిషీ ॥

చ ॥ 1 మదిని మంచి పెంచుకున్న మనవతావాదిగా
చెడును దరికి రానీయని సద్భావనగా
నిన్ను నీవు నిలుపుకుంటే అదే చాలుగా
భరతమాత గుండెలోన నిలిచేవు నిండుగా ॥ మనిషీ ॥

చ ॥ 2 శాంతికపోతం ఎగరాలి స్వేచ్ఛగా నింగికి
బాపూజీ ఆశయం పంచాలి అందరికీ
మొదటి అడుగు నీదే కావాలి విశ్వశాంతికి
అదినీవే ఇవ్వాలి ముందు ముందు తరాలకి ॥ మనిషీ ॥